


సురేష్ ప్రొడక్షన్స్
సోగ్గాడు

నటీ నటులు

★ ★ ★ ★ ★ శోభన్ బాబు ★ ★ ★ ★ ★ ★

జయచిత్ర	....	జయసుధ
సత్యనారాయణ	....	అంజలీదేవి
రాజబాబు	....	శాంతకుమారి
అల్లురామలింగయ్య	....	రమాప్రభ
నాగేష్	....	మంజూభార్గవి
గిరిబాబు	....	బేబీ వరలక్ష్మి
అర్జా జనార్ధనరావు	....	కల్పన
రవికుమార్	....	ఝాన్సీ
పి. జె. శర్మ	....	విజయలక్ష్మి
చందన .... కవిత	....	మోతుకూరి సత్యం
సూరిబాబు .... నారాయణ	....	గోకిన రామారావు.

అతిథి నటులు

గుమ్మడి	....	పద్మనాభం
ధూళిపాళ	....	కోకా సంజీవరావు

మరియు

సుబ్బరామి రెడ్డి.

వెల : 15 పైసలు

కథా సంగ్రహం

"సోగ్గాడు" అసలు పేరు శోభనాద్రి. తండ్రిలేకపోయినా, తన తల్లి ఆశీస్సు లతో గ్రామస్థుల గౌరవాభిమానాలతో పెరిగి పెద్దవాడయ్యాడు: వ్యవసాయంతోపాటు పల్లెటూరి ఆటపాటలలో, షోకు సరదాలలో ప్రత్యేకత చూపించి, అందరినోట్లో సోగ్గాడయ్యాడు. సోగ్గాడి మేనమామ ఆ గ్రామ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు. పేరు పరమయ్య. పరమస్వార్థపరుడు. పరమయ్య కూతురు సరోజ బాగా చదువు కున్నదైనా, చదువులేని తన బావ సోగ్గాడంటే ఎనలేని ప్రేమ. సోగ్గాడికూడా మరదలపై ఎంతో అనురాగం. ఓ శుభసమయాన సోగ్గాడు తల్లితో సహా వెళ్ళి, మేనమామను పిల్ల నిమ్మని అడిగాడు.

"నీలాంటి చదువురాని మోటువాడికి నా కూతుర్నిచ్చి, పెళ్ళి చేయడం జరగని పని—" అని నలుగురిలో ఖచ్చితంగా చెప్పాడు మేనమామ పరమయ్య. ఇద్దరి మధ్య మాటా—మాటా పెరిగింది. అవమానం భరించలేని సోగ్గాడు రెచ్చి పోయి, "ఛెల్ హై .... నీ యబ్బ! నీ కూతురికన్నా చదువుకున్నదాన్ని, నీ కూతురుకన్నా చక్కని దాన్ని పెళ్ళి చేసుకోపోతే, నా పేరు సోగ్గాడు శోభనాద్రే కాదు" — అని మామతో సవాల్ చేశాడు.

మిత్రుల సలహాపై, చదువుకున్న పిల్లను పెళ్ళిచేసుకుందామని, పట్నం బయలుదేరిన సోగ్గాడికి, తన మామతో బలవంతపు పెళ్ళి తప్పించుకుని, పారి పోయి వచ్చిన లత తారసపడింది. ఒక ఆపదలో సోగ్గాడికి లత సాయ పడింది. ఒక మోసం నుండి తప్పించడంలో సోగ్గాడు లతకు సాయ పడ్డాడు. ఇద్దరి చూపులు కలిసాయి. మనసులు మురిసాయి. సవాల్ సాధించేందుకు ఊరెళ్ళి పెళ్ళి చేసుకోవా లనుకున్నాడు సోగ్గాడు. కానీ పరిస్థితుల ఒత్తిడి వలన హోటల్ ర్రూంలోనే లతను పెళ్ళి చేసుకున్నాడు.

భర్తతో కలిసి, లత ఇంటికి తిరిగి వచ్చింది. లత విషయంలో సోగ్గాడికి భూపతికి పెద్ద ఘర్షణ జరిగింది. భూపతి లతను చెఱబట్టి, తన పలుకుబడితో సోగ్గాడ్ని పోలీసులకు పట్టించాడు. సోగ్గాడి తల్లి గ్రామస్థుల్ని పంపి సోగ్గాడ్ని విడిపించింది.

ఇంటికి వచ్చిన సోగ్గాడు, తాను భూపతి మేనకోడలైన లతను పెళ్ళిచేసుకున్నానని తల్లితో చెప్పాడు. అది వినగానే ఆవిడ నిలువునా కృంగి పోయింది. "బాబూ! నీకు ఏమీ తెలియని వయసులో, ఏ నేరం చెయ్యని నీ తండ్రిని క్రూరాతి క్రూరంగా చంపాడు ఆ భూపతి. అటువంటి దుర్మార్గుడి ఇంటికి అల్లుడ వవుతావో? లేక, నీ కోసమే బ్రతుకుతున్న నీ తల్లి గుండెమంట చల్లార్చుతావో! ఆలోచించి చెప్పు!" — అని సోగ్గాడ్ని నిలదీసింది.

ఆ మాటవిన్న సోగ్గాడి రక్తం సలసల కాగింది. ఉగ్రరూపందాలి ఉన్నవళంగా, తన తండ్రి చనిపోయిన స్థలానికి బయలుదేరాడు —.

తరువాత ఏమయింది?

సోగ్గాడి పగ తీరిందా?

భూపతి పంతం నెగ్గిందా?

పీళ్ళిద్దరి పంతాల మధ్య లత సరోజలు ఏమయ్యారు?

రంగుల తెరపై చూసి, తెలుసుకోండి!

పాట నెం. 1

రచన : ప్లేబాక్ :
ఆచార్య ఆత్రేయ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల.

పల్లవి

ఆమె : అవ్వా బువ్వా కావాలంటే అయ్యేదేనా అబ్బాయి
అతడు : అయ్యేదాకా ఆగావంటే, అవ్వైపోతావ్ అమ్మాయి ॥

1 చరణం :

ఆమె : అయ్యో పాపం అత్తకొడుకని అడిగినదిస్తానన్నాను
అతడు : వరుసా వావి వుందికదా అని నేనూ ముద్దే అడిగాను
ఆమె : నాకూ యిద్దామని వుంది.
అతడు : కానీ అడ్డేం వచ్చింది ?
ఆమె : అంతటితో నువ్వాగుతావని నమ్మకమేముంది ? ॥

2 చరణం :

అతడు : బస్తీకెళ్ళే మరదలుపిల్లా తిరిగొస్తావా మళ్ళీ ఈలా
ఆమె : ఇంతకన్నా ఎన్నో ఎన్నో సొగసులు ఎదిగి వస్తాను
అతడు : ముడుపు కట్టుకుని తెస్తావా
ఆమె : మడి కట్టుకు నువ్వుంటావా
అతడు : ఈనగాచి నక్కల పాలు కాదని మాటిస్తావా ? ॥

3 చరణం :

ఆమె : పల్లెటూరి బావకోసం – పట్టా పుచ్చుకు వస్తాను
అతడు : పచ్చ పచ్చని బ్రతుకే నీకు పట్టారాసి యిస్తాను
ఆమె : కమతానికి నువ్వొస్తావా
అతడు : కామందుగ నువ్వుంటావా
ఆమె : శిస్తులేని, కల్తీలేని సేద్యం చేస్తానంటావా ॥అవ్వా బువ్వా॥

పాట నెం. 2

రచన :

ఆచార్య ఆత్రేయ

ప్లేబాక్ :

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

పల్లవి :

అతడు : ష్.... అమ్మమ్మమ్మ మ్మా చలి !
ఉహూహూహూ చలి ! హో !
చలి వేస్తుంది - చంపేస్తుంది
కొరికేస్తుంది - నలిమేస్తుంది
రా! రా! కప్పుకుందాం
కొత్త కొత్త గాథలెన్నో చెప్పుకుందాం ॥చలి వేస్తుంది॥

1 చరణం :

అతడు : పాడు చలి ఆగనంటూంది
ఆ! హా! హా!
యాడేడో పట్టిపట్టి లాగుతూంది

ఆమె : గట్టిగా ఇంకా గట్టిగా - అబ్బా !
కట్టగా ఒకటే కట్టగా - ఆహా !
చుట్ట చుట్టుకుందాము - పట్టు విడవకుందాము ॥చలి వేస్తుంది॥

2 చరణం :

ఆమె : నవ్వులాట చాలదంటూంది....ఆహా ! ఊఁ !
పూలబాల గాలిలాగ పట్టుకుంటోంది

అతడు : పెంచుకో చెలిమి పెంచుకో !
దోచుకో మనసు దోచుకో !
సిగ్గు తొలగిపోవాలి
మనసు గెలుచుకోవాలి ॥చలి వేస్తుంది॥

పాట నెం. 3

రచన : ప్లేబాక్ :

ఆచార్య ఆత్రేయ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

పల్లవి : ఏడూ కొండలవాడ వెంకటేశ
ఓరయ్యో! ఎంతపనిచేశావు తిరుమలేశ
చెట్టుమీద కాయను
సముద్రంలో వుప్పును
కలిపినట్టే కలిపావు శ్రీనివాస

1 చరణం :

అతడు : చిలకమ్మ తట్టితే తలుపు తీశా
మళ్ళీ చెయ్యి జారిపోకుండా కట్టేశా

ఆమె : గోరంక గూటిలోకి వచ్చేశా
దాచివున్నదంతా మనసిప్పి యిచ్చేశా
జోగ్గాడ్ని కౌగిట్లో చుట్టేశా

అతడు : జోగ్గ త్తెనిక వదలనని మొండికేశా

2 చరణం :

ఆమె : సిగ్గుతెర నేటితో ఒగ్గేశా
పూలచెండల్లె నీ చేతికొచ్చేశా

అతడు : ఒళ్ళంతా ముద్దులతో ముద్దరేశా
నువ్వు ఓపకుంటె పెనవేసి ఒకటి చేశా

ఆమె : కన్నెతనం పక్కమీద పరిచేశా

అతడు : దాన్ని కడదాకా కాస్తానని ఒట్టేశా॥

పాట నెం. 4

రచన : ప్లేబాక్ :

ఆచార్య ఆత్రేయ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : ఏడూ కొండలవాడ వెంకటేశ
అయ్యో ! ఎంత పనిచేశావు తిరుమలేశ

చెట్టుమీద కాయను
సముద్రంలో వుప్పును
కలిపినట్టే కలిపి పేరు చేశావయ్యా ॥

1 చరణం :

నువ్వేసిన ముడిని మనిషి తెంచేశాడు
నీ సాక్ష్యం నమ్మనని కొట్టేశాడు
అన్యాయం అన్యాయం అంటే
వెళ్ళి దేవుడితో చెప్పుకో పొమ్మన్నాడు
॥పో పొమ్మన్నాడు॥

2 చరణం :

చట్టాన్ని అడిగి తాళి కట్టలేదు
చట్టం ఒప్పుకుని యిద్దరం కలవలేదు
మనిషి చేసింది చట్టము
మాకు జరిగింది ద్రోహము
నువ్వే నిలబెట్టాలి నీతి న్యాయమూ ॥
లేదా నువ్వే శూన్యము

3 చరణం :

మాటమీద నిలబడే మనిషినీ
మనసు మార్చుకోను చేతకాని వాడినీ
చేపట్టి విడువలేను ఆడదానిని
నీ మీద ఒట్టు
నేనొంటరివాడ్ని, ఒంటరివాడ్ని !

పాట నెం. 5

రచన : ఆచార్య ఆత్రేయ

ప్లేబాక్ : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం,
పి. సుశీల

అతడు : ఉఫ్.....

పల్లవి :

అతడు : ఒలె ఒలె ఒలే ఓలమ్మ్మ
ఉఫ్ అంటేనే వులిక్కిపడ్డావే
ఒళ్ళంతా నువ్వొంపులు తిరిగావే

ఆమె : ఒరె ఒరె ఒరే ఓరయ్యో
ఉఫ్ అంటేనే వులిక్కిపడలేదు
నీ వూపిరి తగిలి వొంపులు తిరిగాను ॥

1 చరణం :

అతడు : ఒంపు వొంపులో వుంది నన్ను చంపుకు తినేంత వయ్యారం
ఆ వయ్యారంలో వుంది మళ్ళీ బతికించేంత సింగారం

ఆమె : నీ వూపిరిలోనే వుంది నన్ను వుడికించేంత వెచ్చదనం
ఆ వెచ్చదనంలో వుంది వుడుకును తగ్గించేంత చల్లదనం ॥

2 చరణం :

అతడు : కొప్పు నున్నగా దువ్వి దాంట్లో గొబ్బి పువ్వునే తురిమావు
ఆ గొబ్బి పూల సందిట్లో నేను గండు తుమ్మెదై తిరిగాను

ఆమె : తిరిగి తిరిగి రేపెట్టి నువ్వు పొలము దున్నుతూ వుంటావు
అది తలుచుకుంటూ నేనింట్లో రాత్తిరి ఎప్పుడెప్పుడనివుంటాను॥

3 చరణం :

అతడు : చెంగు చుట్టగా చుట్టి, చేత్తో గంపను పట్టుకు నడిచేవు
ఆ గుట్టుగ వున్న అందాలు నువ్వే రట్టు చేసుకుంటున్నావు

ఆమె : పట్టపగలే గుట్టంతా, అయినా నీకూ నాకూ తెలియనిదా
రట్టుగాని కాపురము వెయ్యి పుట్టుకలైనా కోరే వరము ॥

పాట - నెం. 6

రచన : ఆచార్య ఆత్రేయ ప్లేబాక్ : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం,
పి. సుశీల అండ్ పార్టీ

పల్లవి :

అతడు : సోగ్గాడు లేచాడు
చూచి చూచి నీ దుమ్ము లేపుతాడు

ఆమె : పట్టణాని కొచ్చాడు - పల్లెటూరి సోగ్గాడు
బిక్క మొహం వేశాడు - బొక్క బోర్ల పడ్డాడు ...డుడుడు
అతడు : యహై - చూచి చూచి నీ దుమ్ము లేపుతాడు ॥

1 చరణం :

ఆమె : మీసాలు దువ్వుతాడు - మీది మీది కొస్తాడు
మిడిగుడ్లు వేసుకుని - చూస్తాడు పిచ్చోడు
అతడు : గరిడిసాము చేసినోడు - బిరుసైన కండలోడు
కర్రె త్తినాడంటే - ఆగబోడు తిక్కోడు
ఆమె : లే స్తేనేకుంటోడు మొనగాడు
అతడు : పడుకున్న ఏనుగైనా గుర్రమెత్తె అంటాడు ॥ డు డు డు ॥

2 చరణం :

ఆమె : కోక మడత చూశాడు - రవిక ముడిని చూశాడు
కొంగుపట్టి పగలంతా గుంజాడు వెర్రోడు
అతడు : కోకడాబు తెలిసినోడు - రవిక సోకు ఎరిగినోడు
ఆకలేస్తే ఎండుగడ్డి తినబోడు గడుసోడు
ఆమె : మరి గడ్డివాము చాటుకేల పిలిచాడు
అతడు ; నీకింత గడ్డెట్టి గాటిలో కడతాడు ॥

3 చరణం :

ఆమె : మంచి గుంటావన్నాడు - మాపు రమ్మన్నాడు
తెల్లారు జాగారమన్నాడు - పిల్లోడు
అతడు : ఇట్టాగే ప్రతి ఏడు ఎందరొన్నో పిలుస్తాడు
బాగోతం ఆడించి చూస్తాడోయ్ సోగ్గాడు
ఆమె : నువ్వు సత్తెభామవని పొగిడాడు
అతడు : ఈ జన్మ రాముడు పై జన్మే కిష్టుడు ॥

॥ డు డు డు - సోగ్గాడు ॥

*

సాంకేతిక నిపుణులు

కథ : బాలమురుగన్
మాటలు : మోదుకూరి జాన్సన్, B.A.B.L.
పాటలు : ఆచార్య ఆత్రేయ
సంగీతం : కె. వి. మహదేవన్
సహాయకుడు: పుహళేంది
డైరక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : విన్సెంట్
కళ : జి. వి. సుబ్బారావు
మేకప్ : పోతురాజు
దుస్తులు : ఎం. కృష్ణారావు
నృత్యం : హీరాలాల్
చీఫ్ ఎడిటర్: మార్తాండ్
స్టంట్సు : మాధవన్
స్టిల్సు : సారథి
పబ్లిసిటీ : ఈశ్వర్
ప్రెస్‌పబ్లిసిటీ: ఎన్. వి. కె. ఆర్.
ప్రాసెసింగ్ : జెమినీ కలర్ లేబోరేటరీ.

ప్రెస్ రిలేషన్స్: శ్రీ కృష్ణ
ప్రొడక్షన్ మేనేజర్ - సత్యనారాయణ
ప్రొడక్షన్ కంట్రోలర్ : ఎస్. మొహియుద్దీన్
కేమెరామేన్: కె. యస్. ప్రకాష్
ఎడిటర్ : నరసింహారావు
సాంగ్స్ రికార్డింగ్ & రీరికార్డింగ్ : స్వామినాథన్, రంగస్వామి
అసోసియేట్ డైరక్టర్ : కె. మురళీ మోహనరావు
అసిస్టెంట్ డైరక్టర్ : బండారు నారాయణ
స్టూడియో : వాహిని & ఎ. వి. యం.
ఆఫీస్ - ఇన్-ఛార్జి : కోదండరామన్, సుబ్రమణ్యం.

సహాయకులు

ఎడిటింగ్ : సాంబశివరావు
కేమెరా : బాలసుందరం, దయాళన్
డైరక్షన్ : ప్రసన్న కుమార్
కళ : శాయి కుమార్
మేకప్ : సుబ్రమణ్యం, దాసు
దుస్తులు : సత్యనారాయణ, హరి, నారాయణ, ఈశ్వరరావు

ప్రొడక్షన్ : అప్పారావ్, పొన్నుస్వామి, కృష్ణరియస్వామి, శంకర్, అర్ముగం
ట్రాన్స్‌పోర్ట్: రమణయ్య, కుమరన్, క్రిష్ణ.
జూనియర్ ఆర్టిస్ట్స్ ఏజెంట్ : సూర్యనారాయణ

నిర్మాత :

డి. రామానాయుడు

దర్శకత్వం :

కె. బాపయ్య

రిలీజ్ : ఆంధ్ర, సీడెడ్ - నవయుగ ; నైజాం — విజయా సురేష్ పిక్చర్స్.



నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. బాపయ్య
కథ: బాలమురుగన్
మాటలు: మోదుకూరి జాన్సన్
పాటలు: ఆచార్య ఆత్రేయ
సంగీతం: కె.వి. మహాదేవన్
విన్సెంట్
మార్తాండ్
నవయుగ